



# గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది కేసీఆర్ మాత్రమే



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది కేసీఆర్ మాత్రమేనని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. జాతీయ సమైక్యతకు ప్రతీక సెప్టెంబర్ 17 అని, గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తాతా మధుసూదన్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు రైతుబంధు ఎగ్గొట్టి మోసం చేసిందన్నారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో భారత జాతీయ సమైక్యతా దినోత్సవం మరియు గిరిజన ఆత్మగౌరవ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ జెండా ఆవిష్కరించినారు మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షులు అజ్మీరా వీరు నాయక్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైనప్పటికీ తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేరలేదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పుడే ప్రజలకు నిజమైన విముక్తి, హక్కులు దక్కాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 దేశ సమైక్యతకు చిహ్నమని, బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు దీనిని జాతీయ సమైక్యతా దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2022 సెప్టెంబర్ 17న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రక నిర్ణయం తీసుకుని, గిరిజనుల జనాభా ప్రాతిపదికన దామాషా పద్ధతిలో రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ గిరిజనులను కేవలం ఓటు బ్యాంకుగానే చూసిందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో గిరిజన బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1,326 లంబాడీ తండాలను, 527 ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చి స్వపరిపాలన అందిం చారని కొనియాడారు. రాష్ట్రంలో 6 లక్షల మందికి పైగా గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇచ్చి, వాటన్నింటికీ రైతుబంధు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుం దన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంది రమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి మొండి వైఖరితో గిరిజనులకు రైతుబంధు నిలిపివేసి నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. గిరిజన విద్యార్థుల కోసం 183 గురుకుల పాఠశాలల ను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిం చడంతో పాటు, హైదరాబాద్‌లో కొమురం భీమ్, సంత్ సేవాలాల్ భవనాలను నిర్మించి వారి ఆత్మగౌరవాన్ని కేసీఆర్ చాటారని తెలిపారు. అలాగే బడ్జెట్‌లో గిరిజన సంక్షేమం కోసం రూ. 38,000 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గిరిజన ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ విజయాలు సాధించిందని, రాబోయే రోజుల్లోనూ కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ కేసీఆర్ నాయకత్వానికి గిరిజనులు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఖమర్, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపా ల్, అజ్మీ రా వీరు నా య క్, భాషబోయిన వీరన్న, అంతోటీ అచ్చయ్య, ఖమ్మం మున్సిపల్ కౌన్సిల్ మాజీ డిప్యూటీ లీడర్ మక్బూల్, చింతకాని మండల పార్టీ కార్యదర్శి వెంకట రామారావు, పార్టీ నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, డోకుపర్తి సుబ్బా రావు, ముత్యా ల వెంక ట ప్పా రా వు, బంక మల్ల య్య, పగడాల నరేందర్, లింగన బోయిన సతీష్, బలుసు మురళీకృష్ణ, సద్దాం, మహమ్మద్ రఫీ, కృష్ణ ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, ముత్యం కృష్ణారావు, చీకటి రాంబాబు, పాశంగులపాటి శ్రీనివాస్, కోటి అనంతరాములు, ఆసిఫ్, బురాన్, వీరబాబు, షేక్ నాగుల్ మీరా, రాజేష్, దినేష్, మరియు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి నినాదాలు చేశారు. ముఖ్యనేతలు పాల్గొన్నారు.

